| Balance subsidy amount along with carrying cost | 224.91 | 858.68 | 1,083.59 |
| **Net ARR** | **44,720.96** | **20,229.76** | **64,950.72** |

### SCHEDULE–II
### Abstract of the Retail Supply Tariff for FY 2026-27

(Applicable with effect from **01.04.2026 to 31.03.2027** in respect of the two Distribution Licensees (TGSPDCL & TGNPDCL) and the Co-operative Electric Supply Society, Sircilla in the State of Telangana)

| Category | Fixed/Demand Charge | | Energy Charge |
|---|---|---|---|
| | Unit | Rs./Unit/month | (Rs./Unit) |
| **Low Tension** | | | |
| **LT-I: Domestic:** | | | |
| **LT-I(A): Up to 100 units/month:** | | | |
| 0-50 | kW | 10 | 1.95 |
| 51-100 | kW | 10 | 3.10 |
| **LT-I(B)(i): Above 100 units/month & up to 200 units/month:** | | | |
| 0-100 | kW | 10 | 3.40 |
| 101-200 | kW | 10 | 4.80 |
| **LT-I(B)(ii): Above 200 units/month:** | | | |
| 0-200 | kW | 10 | 5.10 |
| 201-300 | kW | 10 | 7.70 |
| 301-400 | kW | 10 | 9.00 |
| 401-800 | kW | 10 | 9.50 |
| Above 800 units | kW | 50 | 10.00 |
| **LT-II: Non-Domestic/Commercial:** | | | |
| **LT-II(A): Up to 50 units/month:** | | | |
| 0-50 | kW | 30 | 7.00 |
| **LT-II(B): Above 50 units/month:** | | | |
| 0-100 | kW | 70 | 8.50 |
| 101-300 | kW | 70 | 9.90 |
| 301-500 | kW | 100 | 10.40 |
| Above 500 | kW | 100 | 11.00 |
| **LT-II(C): Advertisement Hoardings** | kW | 150 | 13.00 |
| **LT-II(D): Haircutting salons up to 200 units/month:** | | | |
| 0-50 | kW | 60 | 5.30 |
| 51-100 | kW | 60 | 6.60 |
| 101-200 | kW | 60 | 7.50 |
| **LT-III: Industry:** | | | |
| Industries | kW | 100 | 7.70 |
| Seasonal Industries (off- season) | kW | 100 | 8.40 |
| Pisciculture/Prawn culture | kW | 50 | 6.20 |
| Sugarcane crushing | kW | 50 | 6.20 |
| Poultry farms | kW | 65 | 7.00 |
| Mushroom, Rabbit, Sheep and Goat farms | kW | 100 | 7.30 |

For Rice Mills under LT-III Industry, the upper limit of Contract Load shall be 93 kW/125 HP; For the remaining consumers under LT-III Industry, the upper limit of Contract Load shall be 75 kW/100 HP.

| Category | Fixed/Demand Charge | | Energy Charge |
|---|---|---|---|
| | Unit | Rs./Unit/month | (Rs./Unit) |
| **LT-IV: Cottage Industries & Agro Based Activities:** | | | |
| LT-IV(A): Cottage Industries | kW | 20 | 4.00 |
| LT-IV(B): Agro Based Activities | kW | 20 | 4.00 |

For LT-IV(B) Agro Based Activity, the upper limit of Connected Load for Sheep farming, Goat farming, and Dairy farming activities shall be 25 HP; For the remaining consumers under LT-IV(B) Agro Based Activity, the upper limit of Connected Load shall be 20 HP.

| Category | Unit | Rs./Unit/month | (Rs./Unit) |
|---|---|---|---|
| **LT-V: Agricultural:** | | | |
| **LT-V(A): Agricultural (DSM Measures mandatory):** | | | |
| Corporate Farmers | HP | - | 2.50 |
| Other than Corporate Farmers | HP | - | 0.00 |
| **LT-V(B): Others:** | | | |
| Horticulture Nurseries with CL up to 20 HP | HP | 20 | 4.00 |
| **LT-VI: Street Lighting & PWS Schemes:** | | | |
| **LT-VI(A): Street Lighting** | | | |
| Panchayats | kW | 32 | 7.10 |
| Municipalities | kW | 32 | 7.60 |
| Municipal Corporations | kW | 32 | 8.10 |
| **LT-VI(B): PWS Schemes:** | | | |
| Panchayats | HP | 32/HP subject to a minimum of Rs.50/month | 6.00 |
| Municipalities | HP | 32/HP subject to a minimum of Rs.100/month | 7.10 |
| Municipal Corporations | HP | 32/HP subject to a minimum of Rs.100/month | 7.60 |
| **LT-VII: General:** | | | |
| LT-VII(A): General Purpose | kW | 21 | 8.30 |
| LT-VII(B): Wholly Religious Places | kW | 30 | 5.00 |
| **LT-VIII: Temporary Supply:** | kW | 21 | 12.00 |

For LT-VIII Temporary Supply, the consumer shall be required to deposit in advance the estimated consumption charges along with other charges as stipulated in the Tariff Order.

| Category | Unit | Rs./Unit/month | (Rs./Unit) |
|---|---|---|---|
| **LT-IX: Electric Vehicle Charging Stations** | kW | 0 | 6.00 |
| **High Tension** | | | |
| **HT-I(A): Industry General:** | | | |
| 11 kV | kVA | 500 | 7.65 |
| 33 kV | kVA | 500 | 7.15 |
| 132 kV and above | kVA | 500 | 6.65 |
| **HT-I(A): Lights and Fans:** | | | |
| 11 kV | - | - | 7.65 |
| 33 kV | - | - | 7.15 |
| 132 kV and above | - | - | 6.65 |
| **HT-I(A): Poultry Farms:** | | | |
| 11 kV | kVA | 500 | 7.65 |
| 33 kV | kVA | 500 | 7.15 |
| **HT-I(A): Colony Consumption:** | | | |
| 11 kV | - | - | 7.30 |
| 33 kV | - | - | 7.30 |
| 132 kV and above | - | - | 7.30 |
| **HT-I(A): Seasonal Industries:** | | | |
| 11 kV | kVA | 500 | 8.60 |
| 33 kV | kVA | 500 | 7.90 |
| 132 kV and above | kVA | 500 | 7.70 |
| **HT-I(A): Optional Category with CMD Up to 150 kVA:** | | | |
| 11 kV | kVA | 100 | 8.00 |

| Category | Fixed/Demand Charge | | Energy Charge |
|---|---|---|---|
| | Unit | Rs./Unit/month | (Rs./Unit) |
| **HT-I(B): Ferro Alloys:** | | | |
| 11 kV | kVA | 500 | 7.65 |
| 33 kV | kVA | 500 | 7.15 |
| 132 kV and above | kVA | 500 | 6.65 |
| **HT-II(A): Others:** | | | |
| 11 kV | kVA | 500 | 8.80 |
| 33 kV | kVA | 500 | 8.00 |
| 132 kV and above | kVA | 500 | 7.80 |
| **HT-II(B): Wholly Religious Places:** | | | |
| 11 kV | kVA | 285 | 5.00 |
| 33 kV | kVA | 285 | 5.00 |
| 132 kV and above | kVA | 285 | 5.00 |
| **HT-III: Airports, Railway stations and Bus stations:** | | | |
| 11 kV | kVA | 500 | 8.50 |
| 33 kV | kVA | 500 | 7.85 |
| 132 kV and above | kVA | 500 | 7.45 |
| **HT-IV(A): Irrigation and Agriculture:** | | | |
| 11 kV | kVA | 300 | 6.30 |
| 33 kV | kVA | 300 | 6.30 |
| 132 kV and above | kVA | 300 | 6.30 |
| **HT-IV(B): CPWS Schemes:** | | | |
| 11 kV | kVA | - | 6.10 |
| 33 kV | kVA | - | 6.10 |
| 132 kV and above | kVA | - | 6.10 |
| **HT-V(A): Railway Traction** | kVA | 500 | 5.05 |
| **HT-V(B): HMR** | kVA | 500 | 4.95 |
| **HT-VI: Townships & Residential Colonies:** | | | |
| 11 kV | kVA | 285 | 7.30 |
| 33 kV | kVA | 285 | 7.30 |
| 132 kV and above | kVA | 285 | 7.30 |
| **HT-VII: Temporary Supply:** | | | |
| 11 kV | kVA | 500 | 11.80 |
| 33 kV | kVA | 500 | 11.00 |
| 132 kV and above | kVA | 500 | 10.80 |

For HT-VII Temporary Supply, the consumer shall be required to deposit in advance the estimated consumption charges along with other charges as stipulated in the Tariff Order.

| Category | Unit | Rs./Unit/month | (Rs./Unit) |
|---|---|---|---|
| **HT-VIII: RESCOs:** | | | |
| 11 kV | | - | 4.77 |
| **HT-IX: Electric Vehicle Charging Stations:** | | | |
| 11 kV | kVA | 100 | 6.00 |
| 33 kV | kVA | 100 | 6.00 |
| 132 kV and above | kVA | 100 | 6.00 |

**TERMS AND CONDITIONS**

**1. Time of Day (TOD) Tariffs/Incentives:**

***Applicability:***

The following Time of Day (TOD) Tariffs are applicable for categories viz.,

HT-I(A) Industry General;
HT-I(A) Poultry Farms;
HT-II(A) Others;
HT-II(B) Wholly Religious Places;
HT-III Airports, Railway stations and Bus Stations
HT-IX Electric Vehicle Charging Stations;

| Description | During the Period | ToD Tariff over Retail Supply Energy Charges for FY 2026-27 |
|---|---|---|
| Time of Day (TOD) Tariff | 6 am to 10 am and 6 pm to 10 pm | Plus Rs.1.50/unit |
| Time of Day (TOD) Tariff | 10 am to 6 pm | Less Rs. 0.50/unit |

Note: Normal energy charges shall be applicable for time slot of 10 pm to 6 am.

**2.Fuel Surcharge Adjustment (FSA)/Fuel Cost Adjustment (FCA)** will be extra as per Regulation No.2 of 2023 as amended from time to time.

3.The Tariffs are exclusive of the Electricity Duty payable as per the provisions of the Telangana State Electricity Duty Act, 1939 as amended from time to time.

**4.Voltage of Supply:** The voltage at which supply has to be availed by the consumers as per the GTCS notified by the Commission and as amended from time to time.

**5.Additional Charges for Maximum Demand exceeding the Contracted Demand**

In case, in any month the Recorded Maximum Demand (RMD) of the consumer exceeds his Contracted Demand with the Licensee, the consumer shall pay the following charges on excess demand recorded and on the entire energy consumed.

| RMD over CMD | Demand charges on excess demand | Energy charges on full energy |
|---|---|---|
| 100 to 120% | 2 times of normal charge | Normal |
| Above 120% and up to 200% | 2 times of normal charge | 1.15 times of normal charge |
| More than 200% | 2 times of normal charge | 1.20 times of normal charge |

In the case of HT-V(A) and HT-V(B): Railway Traction and HMR, the energy charges shall be computed at 1.05 times the normal charges on the entire consumption, if RMD exceeds 120% of Contracted Demand.

**6.**There is no change in the following charges:

a. Minimum Charges
b. Customer Charges
c. Delayed Payment Surcharge (DPS)
d. Reconnection Charges
e. Testing Charges
f. Supervision/ Inspection and Checking Charges
g. Low Power Factor Charges
h. Capacitor Surcharge
i. Fixed Charges – Seasonal Industries
j. Temporary Supply for LT and HT Consumers
k. Green Tariff
l. Standby Charges

**7. Grid Support Charges:** The Commission has computed the GSC of **Rs.19.77** /kW/Month by considering the total generation capacity connected to Telangana grid as on **31.03.2026.**

### SCHEDULE III
### CROSS SUBSIDY SURCHARGE (Rs. /kWh) FOR FY 2026-27

| | Consumer Category | TGSPDCL | TGNPDCL |
|---|---|---|---|
| | **HT Category at 11 kV** | | |
| HT-I | Industry | 1.98 | 1.99 |
| HT-I(B) | Ferro Alloys | 2.04 | 0.00 |
| HT-II(A) | Others (Commercial) | 2.33 | 2.37 |
| HT-II(B) | Wholly Religious Places | 1.13 | 0.60 |
| HT-III | Airports, Bus Stations and Railway Stations | 2.38 | 2.08 |
| HT-IV(A) | Irrigation & Agriculture | 1.66 | 1.94 |
| HT-IV(B) | CPWS Schemes | 0.02 | 0.00 |
| HT-VI | Townships and Residential Colonies | 1.73 | 1.81 |
| HT-VII | Temporary Supply | 2.91 | 3.40 |
| HT-IX | EV Charging Stations | 0.88 | 0.00 |
| | **HT Category at 33 kV** | | |
| HT-I | Industry | 1.73 | 1.79 |
| HT-I(B) | Ferro Alloys | 0.00 | 1.58 |
| HT-II(A) | Others (Commercial) | 2.04 | 2.12 |
| HT-II(B) | Wholly Religious Places | 0.93 | 0.00 |
| HT-IV(A) | Irrigation & Agriculture | 1.70 | 1.80 |
| HT-IV(B) | CPWS Schemes | 0.51 | 0.28 |
| HT-VI | Townships and Residential Colonies | 1.73 | 1.65 |
| HT-VII | Temporary Supply | 3.01 | 2.77 |
| HT-IX | EV Charging Stations | 2.25 | 0.74 |
| | **HT Category at 132 kV and above** | | |
| HT-I | Industry | 1.62 | 1.69 |
| HT-II(A) | Others (Commercial) | 2.34 | 3.77 |
| HT-III | Airports, Bus Stations and Railway Stations | 1.71 | 0.00 |
| HT-IV(A) | Irrigation & Agriculture | 1.60 | 1.92 |
| HT-IV(B) | CPWS | 0.76 | 0.58 |
| HT-VA | Railway Traction | 1.34 | 1.01 |
| HT-VB | HMR | 0.53 | 0.00 |
| HT-VI | Townships and Residential Colonies | 0.00 | 1.74 |
| HT-IX | EV Charging Stations | 2.12 | 0.00 |

DIPR R.O. No. : 1295-PP/CL-AGENCY/ADVT/1/2025-26, Dt: 30-03-2026

# కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు నీళ్లపాలు

(మొదటి పేజీ తరువాయి)

''కాళేశ్వరం ఆర్థికంగా ఆచరణకు సాధ్యమైంది కాదు. ప్రాథమిక అంచనా కన్నా.. దాదాపు 80 శాతం ఈ ప్రాజెక్ట్ కాస్ట్ పెరిగింది. దాదాపు రూ. 1.47 లక్ష కోట్లకు ఈ ప్రాజెక్ట్ కాస్ట్ చేరింది'' అని రిపోర్ట్‌లోని అంశాలను సభలో సీఆర్ పాటిల్ చదివి వినిపించారు. ఈ అబ్జర్వేషన్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని కేంద్రాన్ని ప్రశ్నించారు. అలాగే, కాళేశ్వరానికి సంబంధించి తాజా పరిస్థితిని వివరించాలని కోరారు. జల్ జీవన్ మిషన్, ఇతర స్కీమ్‌ల కింద తెలంగాణకు కేంద్రం అందించిన ఆర్థిక సహకారంపై ప్రశ్నించారు. ఇందుకు కేంద్ర మంత్రి బదులిస్తూ...''కాగ్ రిపోర్ట్‌లు రాష్ట్రానికి వెళ్తాయి. ఈ రిపోర్ట్‌లకు రాష్ట్రాలే జవాబుదారీగా ఉంటాయి. అయితే, కాళేశ్వరానికి సంబంధించి రాష్ట్రం నుంచి ఎలాంటి కాగ్ రిపోర్ట్ తమకు అందలేదు'' అని స్పష్టం చేశారు. జల్ జీవన్ మిషన్ నిధుల వినియోగంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. ఈ స్కీమ్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి తీసుకోనందున.. దీనిపై తమ మంత్రిత్వ శాఖ వద్ద ఎలాంటి సమాచారం లేదని చెప్పారు. గత మూడేండ్లుగా ఈ స్కీమ్స్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని తెలిపారు. అయినప్పటికీ... 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' (పీడీఎంసీ) కింద తెలంగాణకు మొత్తం రూ. 873.95 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. అందులో గత మూడేండ్లలో రూ. 194.63 కోట్లు అందించినట్టు వివరించారు.

**కాళేశ్వరం నీటిలో కొట్టుకుపోయింది: కేంద్ర మంత్రి పాటిల్**

అనంతరం లక్ష్మణ్ ప్రశ్నకు అనుబంధంగా కేఆర్ సురేశ్ రెడ్డి సప్లిమెంటరీ ప్రశ్న అడిగారు. రాష్ట్ర విభజన సందర్భంలో ఏపీ, తెలంగాణకు రెండు జాతీయ ప్రాజెక్టులు ఇవ్వాలని ఉందన్నారు. ఇందులో ఏపీ నుంచి పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించారని, తెలంగాణ నుంచి ఒక్క ప్రాజెక్ట్‌కు నేషనల్ హోదా ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం లేదా



ఇతర ఏ ముఖ్యమైన ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వాలని కోరారు. అయితే... కాంగ్రెస్ పాలనలో గడిచిన రెండేండ్లలో తెలంగాణలో చాలా వరకు ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు అమలు కావడం లేదని విమర్శించారు. ఇందుకు కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ బదులిస్తూ.. ''సహచర సభ్యులు డ్రింకింగ్ వాటర్ పేరుతో ఇరిగేషన్‌కు సంబంధించి ప్రశ్నను లేవనెత్తారు. కాళేశ్వరానికి సంబంధించి జలవనరుల శాఖ పరిధిలోని అంశాలకు సమాధానం ఇస్తాను. కాళేశ్వరం కోసం రూ. 30 వేల కోట్లు ఖర్చు చేశాక అప్రూవల్ కోసం మా శాఖకు ప్రతిపాదన వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి టెక్నికల్ అప్రూవల్ మాత్రమే పూర్తి చేసి ఇచ్చాం. ఆ తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మా నుంచి ఒక్క రూపాయి తీసుకోలేదు. అయితే, ప్రస్తుతం కాళేశ్వరం పరిస్థితి ఏంటో దేశం మొత్తానికి తెలుసు. దాదాపు రూ. లక్షకోట్లకు పైగా ఖర్చు చేసి నిర్మించిన ఈ ప్రాజెక్ట్, ప్రస్తుతం నీటిలో కొట్టకుపోయింది. కాళేశ్వరం లోపాలపై విచారణ కూడా జరుగుతున్నది. ఈ ప్రాజెక్ట్ విషయంలో బోర్ వేల్స్ వేసి, కొత్తగా ఈ ప్రాజెక్ట్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలని అనే అంశంపై పని చేస్తున్నాం. ఈ విషయంలో సర్వే చేస్తున్న ఏజెన్సీ చాలా నత్తనడకన పనులు చేస్తున్నది. దీని కారణంగా ప్రజలకు నీళ్లు ఇంకా అందడం లేదు. ఈ ప్రాజెక్ట్ కోసం జల్ జీవన్ మిషన్ నుంచి నిధులు తీసుకోలేదు. అందువల్ల ఈ ప్రాజెక్ట్ నిధుల విషయంలో మా దగ్గర ఎలాంటి సమాచారం లేకపోవడం మంచిదైంది. కానీ జల్ సించాయ్, జల్ భాగిదారి ప్రోగ్రాంలో తెలంగాణ మంచిపనితీరు కనబర్చింది. అందుకు తగ్గట్టుగా అధిక నిధులతో పాటు రూ. 2 కోట్ల బహుమానం కూడా దక్కింది'' అని బదులిచ్చారు. సప్లిమెంటరీ ప్రశ్న కింద మరోసారి సురేశ్‌రెడ్డి స్పందిస్తూ... 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' (పీడీఎంసీ)' కింద తెలంగాణకు కేటాయించిన నిధుల వివరాలను చెప్పాలని కేంద్ర మంత్రిని కోరారు.

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం: ఎంపీ అనిల్

**పార్లమెంట్ వేదికగా బీఆర్ఎస్, బీజేపీ ఫ్రెండ్‌షిప్ మరోసారి స్పష్టమైందని కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ విమర్శించారు. ఇందుకు తగ్గట్టుగా కాళేశ్వరం, జల్ జీవన్ మిషన్ నిధుల విషయంలో ఈ ఇరు పార్టీల ఎంపీలు.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రతిపాదనలు పంపలేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాల్ని అమలు చేయడం లేదని బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి సభకు వివరించారన్నారు. ఈ వ్యాఖ్యలు పరిశీలిస్తే.. ఇరు పార్టీల ఫ్రెండ్‌షిప్ స్పష్టమవుతున్నదని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ వేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ.. "కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేవలం సాంకేతిక సహకారానికి మాత్రమే అనుమతి ఇచ్చాం. ఆ తర్వాత ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం బయటి నుంచి నిధులు తీసుకోవచ్చు. లేదా కేంద్ర ప్రభుత్వాన్ని కోరవచ్చు. అవి 60:40 లేదా ఇతర నిష్పత్తిలో రుణాలు పొందవచ్చు" అని క్లారిటీ ఇచ్చారు.**

## కాళేశ్వరం అప్పులు..
# ఇంకా రూ.82,595 కోట్లు కట్టాలి!

- **ఇప్పటిదాకా ప్రాజెక్టు అప్పుల్లో అసలుకే రూ. 37,117 కోట్లు చెల్లింపు**
- **భారీగా చెల్లించాల్సి ఉండడంతో బడ్జెట్‌పై ప్రభావం**
- **వచ్చే మూడేండ్లలో 15.09 లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యం**
- **బడ్జెట్ అవుట్ కమ్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి**

**హైదరాబాద్, వెలుగు:** కాళేశ్వరం ప్రాజెక్టు అప్పులకుప్పగా మారింది. ఆ ప్రాజెక్టుపై ప్రభుత్వం ఇంకా రూ.82,595 కోట్లు అసలు, మిత్తి రూపంలో చెల్లించాల్సి ఉంది. ఇరిగేషన్ బడ్జెట్ ఫలితాల్లో ప్రభుత్వం ఈ వివరాలు వెల్లడించింది. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.97,449 కోట్లు మంజూరు కాగా.. అందులో రూ.80,824 కోట్లు రిలీజ్ అయ్యాయని ప్రభుత్వం తెలిపింది. అందులో ఇప్పటిదాకా రూ.37,117 కోట్ల మేర అసలును అప్పులు ఇచ్చిన సంస్థలకు తిరిగి చెల్లించినట్టు పేర్కొంది. మరో రూ.43,707 కోట్ల అసలును చెల్లించాల్సి ఉండడం.. దానికి వడ్డీలు ఎక్కువగా ఉండడంతో రుణాలను రీస్ట్రక్చర్ చేయించామని తెలిపింది. ఫలితంగా చెల్లించాల్సిన అసలు రూ.54,810 కోట్లు ఉంటుందని, దానికి వడ్డీ మరో రూ.27,785 కోట్లు కలిపి రూ.82,595 కోట్లను కాళేశ్వరం ప్రాజెక్టుకు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉన్న ఆర్థికభారాన్ని తొలగించేందుకు చర్యలు చేపట్టినా.. భారీ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఫలితంగా బడ్జెట్ కేటాయింపులపై తీవ్ర ప్రభావం పడుతున్నదని, ఇతర ప్రాజెక్టులు, సాధించాల్సిన ఆయకట్టుపై పెను ప్రభావం పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. అందుకు అనుగుణంగా తొలుత భూసేకరణ చేపట్టాకే ప్రాజెక్టుల నిర్మాణంపై ముందుకెళ్లాలని నిర్ణయించినట్టు వివరించింది. రాబోయే మూడేండ్లలో 15.09 లక్షల ఎకరాల ఆయకట్టును సృష్టించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని, 2.20 లక్షల ఎకరాల స్థిరీకరణను లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపింది.

**రెండేండ్లలో లక్ష ఎకరాలే..**

2004 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సాధించిన కొత్త ఆయకట్టు 20,22,055 ఎకరాలేనని ప్రభుత్వం వెల్లడించింది. 2004 నుంచి 2014 వరకు 5,70,780 ఎకరాల కొత్త ఆయకట్టును సృష్టిస్తే.. 2014 నుంచి 2023 మధ్య 13,50,751 ఎకరాలు వచ్చిందని తెలిపింది. 2024 నుంచి 2025లో 50,111, 2025 నుంచి ఇప్పటి వరకు 50,413 ఎకరాల ఆయకట్టు వచ్చిందని తెలిపింది. అంటే ఈ రెండేండ్లలో 1,00,524 ఎకరాల ఆయకట్టును ప్రభుత్వం సృష్టించింది. 2026-27 సంవత్సరానికిగానూ ప్రాధాన్య ప్రాజెక్టుల కింద 4.01 లక్షల ఎకరాల ఆయకట్టు సాధించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొంది. ఇందులో అత్యధికంగా దేవాదుల కింద 70 వేల ఎకరాలు, కల్వకుర్తి లిఫ్ట్ కింద 60 వేల ఎకరాల మేర లక్ష్యాన్ని సాధించేందుకు నిర్దేశించుకున్నట్టు వెల్లడించింది. ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం సరిగ్గా అందడం లేదని బడ్జెట్ ఫలితాల్లో తేలింది. ఆయకట్టు అభివృద్ధి, నీటి నిర్వహణ (క్యాడ్‌వామ్) కింద 11 ప్రాజెక్టులకు రూ.1484.561 కోట్ల నిధులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా.. 2021లోనే కేంద్రం ఆమోదం తెలిపిందని ప్రభుత్వం పేర్కొంది. అయితే, ఇప్పటి వరకు దాని కింద కేంద్రం నుంచి వచ్చింది కేవలం రూ.36.34 కోట్లేనని వెల్లడించింది.



## జీవో 317 టీచర్లు, ఉద్యోగులకు వన్‌టైమ్ రిలీఫ్ ఇవ్వండి

- **సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ**

**హైదరాబాద్, వెలుగు:** జీవో 317 బాధిత ఉద్యోగులు, టీచర్లకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వన్ టైమ్ రిలీఫ్ కింద వారిని స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కోరారు. బీఆర్ఎస్ హయాంలో 2021, డిసెంబర్ 6న ఇచ్చిన జీవో 317లో స్థానికతపై స్పష్టత లేకపోవడంతో టీచర్లు, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మేరకు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డికి ఆమె బహిరంగ లేఖ రాశారు. జీవో 317తో ఉద్యోగులు, టీచర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అప్పటి సీఎం కేసీఆర్‌కు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ లేఖ రాశారని గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే జీవో 317ను సమీక్షించి ఉద్యోగులు, టీచర్లకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటిదాకా నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు. జీవో 317 బాధితుల సమస్యకు పరిష్కారం చూపిస్తామంటూ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, కానీ, ఇప్పటి వరకు ఆ నివేదిక ప్రభుత్వం బయట పెట్టలేదని విమర్శించారు.

# గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారి సమక్షంలో

**విద్యుత్ నియంత్రణ్ భవన్, G.T.S కాలనీ, కళ్యాణ్ నగర్, హైదరాబాద్ - 500 045**

## దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TGSPDCL) | ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TGNPDCL)

## బహిరంగ ప్రకటన

**ఆర్థిక సంవత్సరము 2026-27 కు సవరణ చేయబడిన రిటైల్ సరఫరా వ్యాపారం యొక్క సమగ్ర ఆదాయ ఆవశ్యకత (A R R), రిటైల్ సరఫరా టారిఫ్ ధరలు మరియు క్రాస్ సబ్సిడీ సర్-ఛార్జ్**

1. రెండు (2) విద్యుత్ పంపిణీ సంస్థలు, అనగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్) మరియు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్) వారు ఆర్థిక సంవత్సరము 2026-27 కు ఓ. పి. సంఖ్య 80/2025 మరియు ఓ. పి. సంఖ్య 79/2025 లోని సవరణ చేయబడిన రిటైల్ సరఫరా వ్యాపారం యొక్క సమగ్ర ఆదాయ ఆవశ్యకత (A R R) రిటైల్ సరఫరా ధరలు మరియు క్రాస్ సబ్సిడీ సర్‌ఛార్జ్ ప్రతిపాదనలను పురస్కరించుకొని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారు తేదీ: 30.03.2026న యావత్ తెలంగాణా రాష్ట్రం లోని వివిధ విభాగాల వినియోగదారులందరికి ఆర్థికసంవత్సరము 2026-27కి రిటైల్ సరఫరా వ్యాపారం యొక్క సమగ్ర ఆదాయ ఆవశ్యకత (A R R), రిటైల్ సరఫరా ధరలు మరియు క్రాస్ సబ్సిడీ సర్ ఛార్జీలను ఈ క్రింద వివరించబడ్డ అనుబంధం-I, అనుబంధం-II మరియు అనుబంధం-III ప్రకారం నిర్ణయించడమైనది.
2. ఈ రిటైల్ సరఫరా ధరలు రాష్ట్రంలోని సిరిసిల్ల గ్రామీణ విద్యుత్ సరఫరా సహకార సంఘం పరిధిలోని వినియోగదారులకు కూడా వర్తిస్తాయి.
3. ఈ రిటైల్ సరఫరా ధరలు మరియు క్రాస్ సబ్సిడీ సర్ ఛార్జీలు 01-04-2026 నుండి 31-03-2027 వరకు చట్టాన్ని అనుసరించి కమిషన్ వారు సవరించనంత వరకు అమలులో ఉంటాయి.

సం/- చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్/దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
స్థలం: హైదరాబాద్, తేదీ: 31-03-2026

సం/- చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్/ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
స్థలం: హనుమకొండ, తేదీ: 31-03-2026

## అనుబంధం – I

**ఆర్థిక సం|| 2026-27 రిటైల్ సరఫరా వ్యాపారం యొక్క సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ARR)**

(రూ. కోట్లలో)

| వివరాలు | ఆమోదించబడిన | | |
|---|---|---|---|
| | TGSPDCL | TGNPDCL | TGDISCOMS |
| విద్యుత్ కొనుగోలు ఖర్చులు | 34,958.80 | 14,271.23 | 49,230.02 |
| రాష్ట్రేతర ట్రాన్స్మిషన్ ఖర్చులు | 1,789.85 | 747.15 | 2,537.00 |
| అంతర్‌రాష్ట్ర ట్రాన్స్మిషన్ ఖర్చులు | 1,700.92 | 710.02 | 2,410.94 |
| SLDC ఖర్చులు | 65.59 | 27.38 | 92.96 |
| పంపిణీ వ్యయం-వీలింగ్ వ్యాపారం | 5,304.49 | 3,795.43 | 9,099.92 |
| పంపిణీ వ్యయం-రిటైల్ సరఫరా వ్యాపారం | | | |
| ఓ & ఎం ఖర్చులు | 413.11 | 293.93 | 707.05 |
| తరుగుదల | 40.73 | 33.00 | 73.73 |
| అప్పు పై వడ్డీ మరియు ఆర్థిక ఖర్చులు | 71.58 | 27.34 | 98.93 |
| నిర్వహణ మూలధనం పై వడ్డీ | 0.00 | 0.00 | 0.00 |
| ఈక్విటీ పై రాబడి | 61.66 | 38.55 | 100.21 |
| వినియోగదారుల సెక్యూరిటీ డిపాజిట్లపై వడ్డీ | 367.85 | 91.06 | 458.91 |
| **తగ్గింపు (–):** టారీఫేతర ఆదాయం | (82.62) | (61.05) | (143.67) |
| **సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ARR)** | **44,691.95** | **19,974.05** | **64,666.00** |
| 2024-25 ఆర్థిక సంవత్సరం ట్రూ-అప్/డౌన్ సర్దుబాటు ప్రభావం | (195.90) | (602.97) | (798.87) |
| మిగిలిన రాయితీ మొత్తం, నిర్వహణ వ్యయంతో కలిపి | 224.91 | 858.68 | 1,083.59 |
| **నికర సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ARR)** | **44,720.96** | **20,229.76** | **64,950.72** |

## అనుబంధం – II

**ఆర్థిక సం|| 2026-27 రిటైల్ సరఫరా ధరల యొక్క సంక్షిప్త పట్టిక (తెలంగాణ రాష్ట్రంలోని రెండు పంపిణీ సంస్థలు (TGSPDCL & TGNPDCL) మరియు రెస్కో సిరిసిల్లకు 01-04-2026 నుండి 31-03-2027 వరకు వర్తించును)**

| వినియోగదారుల విభాగం | ఫిక్స్/డిమాండ్ ఛార్జ్ | | ఎనర్జీ ఛార్జ్ |
|---|---|---|---|
| | యూనిట్ | (రూ./యూనిట్/నెలకు) | (రూ./యూనిట్) |
| **లోటెన్షన్ (LT)** | | | |
| **LT-I:గృహ వినియోగం** | | | |
| **LT-I(A): నెలకు100 యూనిట్ల వరకు** | | | |
| 0-50 | KW | 10 | 1.95 |
| 51-100 | KW | 10 | 3.10 |
| **LT-I(B)(i): నెలకు 100 యూనిట్ల పైన మరియు 200 యూనిట్ల వరకు** | | | |
| 0-100 | KW | 10 | 3.40 |
| 101-200 | KW | 10 | 4.80 |
| **LT-I(B)(ii): నెలకు 200 యూనిట్ల పైన** | | | |
| 0-200 | KW | 10 | 5.10 |
| 201-300 | KW | 10 | 7.70 |
| 301-400 | KW | 10 | 9.00 |
| 401-800 | KW | 10 | 9.50 |
| 800 యూనిట్ల పై నుండి | KW | 50 | 10.00 |
| **LT-II గృహేతర/వాణిజ్య వినియోగం/ఇతరులు** | | | |
| **LT-II(A): నెలకు 50 యూనిట్ల వరకు** | | | |
| 0-50 | KW | 30 | 7.00 |
| **LT-II(B): నెలకు 50 యూనిట్ల పైన** | | | |
| 0-100 | KW | 70 | 8.50 |
| 101-300 | KW | 70 | 9.90 |
| 301-500 | KW | 100 | 10.40 |
| 500 యూనిట్ల పై నుండి | KW | 100 | 11.00 |
| **LT-II(C): ప్రచార మరియు ప్రకటనల బోర్డులు** | KW | 150 | 13.00 |
| **LT-II(D): క్షౌరశాలలు నెలకు 200 యూనిట్ల వరకు వినియోగం** | | | |
| 0-50 | KW | 60 | 5.30 |
| 51-100 | KW | 60 | 6.60 |
| 101-200 | KW | 60 | 7.50 |
| **LT-III: పరిశ్రమలు** | | | |
| పరిశ్రమలు | KW | 100 | 7.70 |
| కాలానుగుణ పరిశ్రమలు (ఆఫ్ సీజన్) | KW | 100 | 8.40 |
| మత్స్య మరియు రొయ్యల పెంపకం | KW | 50 | 6.20 |
| చెరుకు గానుగలు | KW | 50 | 6.20 |
| కోళ్లఫారాలు | KW | 65 | 7.00 |
| పుట్టగొడుగులు, కుందేళ్ళ, గొర్రెల మరియు మేకల పెంపకం | KW | 100 | 7.30 |

**LT-III పరిశ్రమల క్రింద వున్న రైస్ మిల్లులకు కాంట్రాక్టు లోడ్ యొక్క గరిష్ట పరిమితి 93 KW/125 HP మరియు LT-III పరిశ్రమల క్రింద మిగిలిన వినియోగదారులకు కాంట్రాక్టు లోడ్ యొక్క గరిష్ట పరిమితి 75 KW/100 HP**

| | | | |
|---|---|---|---|
| **LT-IV: కుటీర పరిశ్రమలు & వ్యవసాయ ఆధారిత కార్యకలాపాలు** | | | |
| LT-IV(A): కుటీర పరిశ్రమలు | KW | 20 | 4.00 |
| LT-IV(B): వ్యవసాయ ఆధారిత కార్యకలాపాలు | KW | 20 | 4.00 |

**LT - IV (B) వ్యవసాయ ఆధారిత పనులు: పుట్టగొడుగులు, కుందేళ్ళు,గొర్రెలు, మేకల పెంపకం మరియు పాడిపరిశ్రమ కార్యకలాపాలకు కనెక్టెడ్ లోడ్ యొక్కగరిష్ట పరిమితి 25HP మరియు LT IV - (B) వ్యవసాయ ఆధారిత పనులు క్రింద మిగిలిన వినియోగదారులకు కనెక్టెడ్ లోడ్ యొక్క గరిష్ట పరిమితి 20HP.**

| | | | |
|---|---|---|---|
| **LT-V: వ్యవసాయం** | | | |
| **LT-V(A): వ్యవసాయం(DSM విధానం తప్పనిసరి)** | | | |
| కార్పొరేట్ రైతులు | HP | - | 2.50 |
| కార్పొరేట్ రైతులు కాకుండా | HP | - | 0.00 |
| **LT-V(B): ఇతరులు** | | | |
| ఉద్యాన మొక్కల పెంపకం (20 హెచ్.పి. వరకు) | HP | 20 | 4.00 |
| **LT-VI: వీధి దీపాలు మరియు రక్షిత మంచి నీటి పథకాలు** | | | |
| **LT-VI(A): వీధి దీపాలు** | | | |
| పంచాయతీలు | KW | 32 | 7.10 |
| పురపాలక సంఘాలు | KW | 32 | 7.60 |
| నగరపాలక సంస్థలు | KW | 32 | 8.10 |
| **LT-VI-(B): రక్షిత మంచినీటి పథకాలు** | | | |
| పంచాయతీలు | HP | 32/హెచ్.పి కనీస ఛార్జీలు రూ. 50/నెలకు | 6.00 |
| పురపాలక సంఘాలు | HP | 32/హెచ్.పి కనీస ఛార్జీలు రూ. 100/నెలకు | 7.10 |
| నగరపాలక సంస్థలు | HP | 32/హెచ్.పి కనీస ఛార్జీలు రూ. 100/నెలకు | 7.60 |
| **LT-VII: సాధారణ** | | | |
| LT-VII(A): సాధారణ విద్యుత్ వాడకం | KW | 21 | 8.30 |
| LT-VII(B): మత పరమైన ప్రదేశాలు | KW | 30 | 5.00 |
| LT-VIII: తాత్కాలిక వినియోగం | KW | 21 | 12.00 |

**LT - VIII తాత్కాలిక సరఫరా కోసం, టారిఫ్ ఆర్డర్ లో నిర్దేశించబడిన ఇతర ఛార్జీలతోపాటుగా అంచనా వేయబడిన వినియోగఛార్జీలను వినియోగదారు ముందుగానే డిపాజిట్ చేయవలసి ఉంటుంది.**

| | | | |
|---|---|---|---|
| LT-IX: విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు | KW | 0.00 | 6.00 |
| **హైటెన్షన్ (HT)** | | | |
| **HT-I(A): పరిశ్రమలు సాధారణ** | | | |
| 11 kV | KVA | 500 | 7.65 |
| 33 kV | KVA | 500 | 7.15 |
| 132 kV మరియు ఆ పైన | KVA | 500 | 6.65 |
| **HT-I(A): లైట్లు & ఫ్యాన్లు** | | | |
| 11 kV | | | 7.65 |
| 33 kV | | | 7.15 |
| 132 kV మరియు ఆ పైన | | | 6.65 |
| **HT-I(A): కోళ్ల ఫారాలు** | | | |
| 11 kV | KVA | 500 | 7.65 |
| 33 kV | KVA | 500 | 7.15 |
| **HT-I(A): పారిశ్రామిక కాలనీల వినియోగం** | | | |
| 11 kV | | - | 7.30 |
| 33 kV | | - | 7.30 |
| 132 kV మరియు ఆ పైన | | - | 7.30 |
| **HT-I (A): కాలానుగుణ పరిశ్రమలు** | | | |
| 11 kV | KVA | 500 | 8.60 |
| 33 kV | KVA | 500 | 7.90 |
| 132 kV మరియు ఆ పైన | KVA | 500 | 7.70 |
| **HT-I(A) ఐచ్ఛిక కేటగిరి CMD 150 KVA వరకు** | | | |
| 11 kV | KVA | 100 | 8.00 |
| **HT-I(B): ఫెర్రో అల్లోయ్స్** | | | |
| 11 kV | KVA | 500 | 7.65 |
| 33 kV | KVA | 500 | 7.15 |
| 132 kV మరియు ఆ పైన | KVA | 500 | 6.65 |
| **HT-II (A): ఇతరులు** | | | |
| 11 kV | KVA | 500 | 8.80 |
| 33 kV | KVA | 500 | 8.00 |
| 132 kV మరియు ఆ పైన | KVA | 500 | 7.80 |
| **HT-II (B): మతపరమైన ప్రదేశాలు** | | | |
| 11 kV | KVA | 285 | 5.00 |
| 33 kV | KVA | 285 | 5.00 |
| 132 kV మరియు ఆ పైన | KVA | 285 | 5.00 |
| **HT-III: విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు & బస్సు స్టేషన్లు** | | | |
| 11 kV | KVA | 500 | 8.50 |
| 33 kV | KVA | 500 | 7.85 |
| 132 kV మరియు ఆ పైన | KVA | 500 | 7.45 |
| **HT-IV(A): నీటిపారుదల & వ్యవసాయం** | | | |
| 11 kV | KVA | 300 | 6.30 |
| 33 kV | KVA | 300 | 6.30 |
| 132 kV మరియు ఆ పైన | KVA | 300 | 6.30 |
| **HT-IV(B): CPWS స్కీమ్స్** | | | |
| 11 kV | | - | 6.10 |
| 33 kV | | - | 6.10 |
| 132 kV మరియు ఆ పైన | | - | 6.10 |
| **HT-V: రైలు మార్గాలు** | | | |
| HT-V(A): రైలు మార్గాలు | KVA | 500 | 5.05 |
| HT-V(B): హెచ్.ఎం.ఆర్ (HMR) | KVA | 500 | 4.95 |
| **HT-VI: టౌన్‌షిప్‌లు/నివాస కాలనీలు** | | | |
| 11kV | KVA | 285 | 7.30 |
| 33 kV | KVA | 285 | 7.30 |
| 132 kV మరియు ఆ పైన | KVA | 285 | 7.30 |
| **HT-VII: తాత్కాలిక వినియోగం** | | | |
| 11 kV | KVA | 500 | 11.80 |
| 33 kV | KVA | 500 | 11.00 |
| 132 kV మరియు ఆ పైన | KVA | 500 | 10.80 |

**HT - VII తాత్కాలిక సరఫరా కోసం, టారిఫ్ ఆర్డర్లో నిర్దేశించబడిన ఇతర ఛార్జీలతో పాటుగా అంచనా వేయబడిన వినియోగ ఛార్జీలను వినియోగదారు ముందుగానే డిపాజిట్ చేయవలసి ఉంటుంది.**

| | | | |
|---|---|---|---|
| **HT-VIII: రెస్కో (RESCOs)** | | | |
| 11kV | | - | 4.77 |
| **HT-IX: విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు** | | | |
| 11 kV | KVA | 100 | 6.00 |
| 33 kV | KVA | 100 | 6.00 |
| 132 kV మరియు ఆ పైన | KVA | 100 | 6.00 |

**నిబంధనలు మరియు షరతులు**

**1. టైం ఆఫ్ దే టారిఫ్ /ప్రోత్సహకాలు-వర్తింపు:**

ఈ క్రింద పేర్కొనబడిన విభాగాలకు టైం ఆఫ్ దే టారిఫ్ /ప్రోత్సహకాలు వర్తిస్తాయి.

i) HT-I (A): పరిశ్రమలు (సాధారణ)
ii) HT-I (A): కోళ్ల ఫారాలు
iii) HT-II (A): ఇతరులు
iv) HT-II (B): మతపరమైన ప్రదేశాలు
v) HT-III: విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు &బస్సు స్టేషన్లు
vi) HT-IX: విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు

| వివరాలు | వర్తించే కాలం | 2026-27 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా ఎనర్జీ ఛార్జీలపై ToD టారిఫ్ |
|---|---|---|
| టైం ఆఫ్ దే (ToD) టారిఫ్ | 6AM to 10AM & 6PM to 10PM | (+) రూ. 1.50/యూనిట్ |
| టైం ఆఫ్ దే (ToD) టారిఫ్ | 10AM to 6PM | (-) రూ. 0.50/యూనిట్ |

**గమనిక:** 10 PM నుండి 6AM సమయానికి సాధారణ విద్యుత్ ఛార్జీలు వర్తిస్తాయి.

**2. ఇంధన సర్దుబాటు ఛార్జీలు (FSA/FCA):** కాలానుగుణంగా సవరించబడిన రెగ్యులేషన్ నెం. 2 ఆఫ్ 2023 నిబంధనల ప్రకారం అదనంగా విధించబడుతుంది.

3. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ సుంకం చట్టం 1939, నిబంధనల ప్రకారం విద్యుత్ సుంకం కాలానుగుణంగా సవరించబడిన నిబంధనల ప్రకారం పై ధరలలో కలిసిలేదు.

**4. సరఫరా యొక్క వోల్టేజ్:** వినియోగదారులకు సరఫరా చేయవలసిన వోల్టేజ్ కమీషన్ వారు జారీ చేసిన GTCS ప్రకారం మరియు ఎప్పటికప్పుడు GTCS లో సవరణ చేసిన నిబంధనల ప్రకారం మార్పు చేయబడును.

**5. కాంట్రాక్ట్ డిమాండ్‌ను మించిన గరిష్ట డిమాండ్‌కు అదనపు ఛార్జీలు:** ఏదైనా ఒక నెలలో నమోదైన డిమాండ్ (ఆర్ఎండి) వినియోగదారుడు లైసెన్సీతో కుదుర్చుకున్న ఒప్పందపు డిమాండ్ (సిఎండి) కన్నాఎక్కువగా ఉంటే వినియోగదారుడు ఈ క్రింది ఛార్జీలను చెల్లించవలెను.

| సిఎండిలో ఆర్ఎండి % | అదనపు డిమాండ్‌పై డిమాండ్ ఛార్జీలు | మొత్తం ఎనర్జీపై ఎనర్జీఛార్జీలు |
|---|---|---|
| 100% నుండి 120% | సాధారణ ఛార్జీలకు 2 రెట్లు | సాధారణ ఛార్జీలు |
| 120% కంటే ఎక్కువ 200% వరకు | సాధారణ ఛార్జీలకు 2 రెట్లు | సాధారణ ఛార్జీలకు 1.15 రెట్లు |
| 200% కంటే ఎక్కువ | సాధారణ ఛార్జీలకు 2 రెట్లు | సాధారణ ఛార్జీలకు 1.20 రెట్లు |

HT కేటగిరీ-V(A)& V(B) రైలుమార్గాలు మరియు హెచ్.ఎం.ఆర్.కు సంబంధిచి నమోదయిన డిమాండ్ ఒప్పందపు డిమాండ్ కు 120 % దాటినచో మొత్తం వినియోగించిన ఎనర్జీపై సాధారణ ఛార్జీలకు 1.05 రెట్లు లెక్కించబడును.

**6. ఈ క్రింది ఛార్జీలలో ఎటువంటి మార్పు లేదు:**

a. కనీస ఛార్జీలు
b. వినియోగదారుల ఛార్జీలు
c. అపరాధరుసుము (DPS)
d. రీకనెక్షన్ ఛార్జీలు
e. టెస్టింగ్ ఛార్జీలు
f. పర్యవేక్షణ/తనిఖీ మరియు చెకింగ్ ఛార్జీలు
g. తక్కువ పవర్ ఫ్యాక్టర్ ఛార్జీలు
h. కెపాసిటర్ సర్ ఛార్జ్
i. స్థిర ఛార్జీలు-సీజనల్ పరిశ్రమలు
j. LT మరియు HT వినియోగదారులకు తాత్కాలిక సరఫరా
k. గ్రీన్ టారిఫ్
l. స్టాండ్ బై ఛార్జీలు

**7. గ్రిడ్ మద్దతు ఛార్జీలు:** తెలంగాణ గ్రిడ్ కు అనుసంధానించబడిన మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని 31.03.2026 నాటికి పరిగణలోకి తీసుకోని గ్రిడ్ మద్దతు ఛార్జీలను రూ. 19.77/kW/నెలకు కమిషన్ ఆమోదించింది.

## అనుబంధం – III

**ఆర్థిక సంవత్సరం 2026-27కు క్రాస్-సబ్సిడీ సర్ ఛార్జ్(రూ.లు/కెడబ్ల్యుహెచ్)**

| వినియోగదారుని విభాగం | | TGSPDCL | TGNPDCL |
|---|---|---|---|
| **హెచ్.టి-11 KV** | | | |
| హెచ్.టి-I | పరిశ్రమలు | 1.98 | 1.99 |
| హెచ్.టి-I(B) | ఫెర్రోఅల్లోయ్స్ | 2.04 | 0.00 |
| హెచ్.టి-II(A) | ఇతరులు/వాణిజ్య వినియోగం | 2.33 | 2.37 |
| హెచ్.టి-II(B) | మత పరమైన ప్రదేశాలు | 1.13 | 0.60 |
| హెచ్.టి-III | విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు & బస్సు స్టేషన్లు | 2.38 | 2.08 |
| హెచ్.టి-IV(A) | నీటిపారుదల & వ్యవసాయం | 1.66 | 1.94 |
| హెచ్.టి-IV(B) | CPWS స్కీమ్స్ | 0.02 | 0.00 |
| హెచ్.టి-VI | టౌన్‌షిప్‌లు మరియు నివాస కాలనీలు | 1.73 | 1.81 |
| హెచ్.టి-VII | తాత్కాలిక వినియోగం | 2.91 | 3.40 |
| హెచ్.టి-IX | విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు | 0.88 | 0.00 |
| **హెచ్.టి-33KV** | | | |
| హెచ్.టి-I | పరిశ్రమలు | 1.73 | 1.79 |
| హెచ్.టి-I(B) | ఫెర్రోఅల్లోయ్స్ | 0.00 | 1.58 |
| హెచ్.టి-II(A) | ఇతరులు/వాణిజ్య వినియోగం | 2.04 | 2.12 |
| హెచ్.టి-II(B) | మత పరమైన ప్రదేశాలు | 0.93 | 0.00 |
| హెచ్.టి-IV(A) | నీటిపారుదల & వ్యవసాయం | 1.70 | 1.80 |
| హెచ్.టి-IV(B) | CPWS స్కీమ్స్ | 0.51 | 0.28 |
| హెచ్.టి-VI | టౌన్‌షిప్‌లు మరియు నివాస కాలనీలు | 1.73 | 1.65 |
| హెచ్.టి-VII | తాత్కాలిక వినియోగం | 3.01 | 2.77 |
| హెచ్.టి-IX | విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు | 2.25 | 0.74 |
| **హెచ్.టి-132 KV మరియు ఆపైన** | | | |
| హెచ్.టి-I | పరిశ్రమలు | 1.62 | 1.69 |
| హెచ్.టి-II(A) | ఇతరులు/వాణిజ్య వినియోగం | 2.34 | 3.77 |
| హెచ్.టి-III | విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు & బస్సు స్టేషన్లు | 1.71 | 0.00 |
| హెచ్.టి-IV(A) | నీటిపారుదల & వ్యవసాయం | 1.60 | 1.92 |
| హెచ్.టి-IV(B) | CPWS స్కీమ్స్ | 0.76 | 0.58 |
| హెచ్.టి-V(A) | రైల్వేమార్గాలు | 1.34 | 1.01 |
| హెచ్.టి-V(B) | హెచ్.ఎం.ఆర్ (HMR) | 0.53 | 0.00 |
| హెచ్.టి -VI | టౌన్‌షిప్‌లు మరియు నివాస కాలనీలు | 0.00 | 1.74 |
| హెచ్.టి -IX | విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు | 2.12 | 0.00 |

DIPR R.O.No. 17810-PP/CL/ADVT/1/2025-26, Dt: 30-03-2026

### పారాక్వాట్ గడ్డి మందును

# నిషేధించాలి

- అమెరికా-ఇరాన్ యుద్ధం ఆపేందుకు కేంద్రం యత్నించాలి.. తీర్మానాలకు సర్కార్ ఆమోదం
- 10 బిల్లులు పాస్.. సభ నిరవధిక వాయిదా

హైదరాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పారాక్వాట్ గడ్డిమందును నిషేధించాలని, ఇరాన్- అమెరికా యుద్ధం ఆపేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ అసెంబ్లీలో సోమవారం వేర్వేరు తీర్మానాలను ప్రవేశపెట్టి, ఆమోదించింది. పారాక్వాట్ డైక్లోరైడ్ నిషేధంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీర్మానం ప్రవేశపెట్టారు. వ్యవసాయ రంగంలో వాడుతున్న పారాక్వాట్ గడ్డిమందు తీవ్ర ముప్పుగా మారిందని, దీన్ని వాడుతున్న క్రమంలో రైతులు అనారోగ్యం పాలవుతున్నారని వెల్లడించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం పారాక్వాట్ డైక్లోరైడ్ తయారీ, నిల్వ, రవాణా, వినియోగాన్ని తక్షణమే నిషేధించాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే, అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధాన్ని ఆపేందుకు కేంద్రం చొరవ తీసుకోవాలని కోరుతూ డిప్యూటీ సీఎం భట్టి తీర్మానాన్ని ప్రవేశపెట్టి, ఆమోదించారు. తీర్మానం చేసే ముందు తమ అభిప్రాయం ఎందుకు తీసుకోలేదంటూ బీజేపీ నేత శంకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కాగా, బడ్జెట్ సమావేశాలు సోమవారంతో ముగిశాయి. ఈ సమావేశాల్లో ప్రభుత్వం 11 బిల్లులను సభలో ప్రవేశపెట్టింది. వాటిలో పదింటికి ఆమోదం తెలపగా, ఒక బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. శాసనసభను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

### ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉత్తమ్ లంచ్

- పాల్గొన్న సీఎం, ఉభయ సభాపతులు..

హైదరాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): సన్నబియ్యం పథకం ప్రారంభించి ఏడాది అవుతున్న సందర్భంగా శాసనసభ, మండలి సభ్యులకు అసెంబ్లీ లాంజ్‌లో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సన్నబియ్యంతో లంచ్‌ను ఏర్పాటు చేశారు. మంత్రులు, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల సభ్యులు ఇందులో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వారితో కలిసి భోజనం చేశారు. శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం మీడియాతో సీఎం చిట్‌చాట్‌గా మాట్లాడుతూ.. ఈ విందులో తాను బిర్యానీ తిన్నానని చెప్పారు.

# సెలెక్ట్ కమిటీకి 'విద్వేష' బిల్లు

**విద్వేష ప్రసంగపు నివారణ బిల్లుపై ప్రతిపక్షాల తీవ్ర అభ్యంతరం.. అధికార పక్షంలోనూ కొందరి వ్యతిరేకత**

- సెలెక్ట్ కమిటీకి పంపాలని స్పీకర్ నిర్ణయం
- కక్షసాధింపునకు బిల్లు తేలేదు..
- విద్వేష ప్రసంగాల నియంత్రణకే: పొన్నం
- స్వేచ్ఛను హరించడమే: ఏలేటి
- ఉన్న చట్టాలు చాలు: కూనంనేని




హైదరాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా చేసే ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 'హేట్ స్పీచ్ బిల్లు'పై ప్రతిపక్షాలతోపాటు అధికార పక్షంలోని కొందరు సభ్యుల నుంచి కూడా అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ద్వేషపూరిత ప్రసంగం అనేదానికి బిల్లులో సరైన నిర్వచనం లేదని, దీనిని రాజకీయ కక్షసాధింపులకు వాడుకునే ప్రమాదం ఉందని పలువురు ఎమ్మెల్యేలు అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపించాలని సభ్యులు పార్టీలకతీతంగా ప్రతిపాదించారు. దీంతో బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపిస్తున్నట్లు స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. సోమవారం శాసనసభలో 'తెలంగాణ విద్వేషపూరిత ప్రసంగం, ద్వేషపూరిత నేరాల నివారణ బిల్లు-2026'ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టారు. దీనిపై సభ్యుల అభ్యంతరాల అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిల్లును కొందరు సభ్యులు స్వాగతించారని, మరి కొంత మంది అభ్యంతరం తెలిపారని చెప్పారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకు ఈ బిల్లు తెస్తున్నామనడంలో వాస్తవం లేదన్నారు. ఆర్టికల్ 19(1)(ఎ)లో రీజనబుల్, రిస్ట్రిక్షన్ అనే పదాలు ఉన్నాయని తెలిపారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకే ఈ బిల్లు తీసుకొస్తున్నామని చెప్పారు. ఆధారాల్లేకుండా ఎవరిపైనా చర్యలు ఉండవని పేర్కొన్నారు. రాజకీయ కక్షసాధింపు కోసం ఈ బిల్లు తేవడం లేదని, పౌరహక్కులకు భంగం కలగకుండా చూసేందుకు తెస్తున్నామని స్పష్టం చేశారు.

**నేరాల వ్యాప్తిని అరికట్టడానికే..**

సమాజంలో ఒక వ్యక్తి లేదా వ్యక్తుల సమూహం, సంఘాలపై విరోధం, ద్వేషం కలిగించేలా ద్వేషపూరితమైన ప్రసంగం చేయడాన్ని, నేరాల వ్యాప్తిని ప్రోత్సహించడాన్ని అరికట్టడానికి, ఆ నేరాలకు శిక్ష విధించడానికి, బాధితులకు తగిన పరిహారం చెల్లించడానికి ఈ బిల్లు తెచ్చామని మంత్రి పొన్నం వివరించారు. ఒకసారి నేరం చేస్తే ఏడాదికి తగ్గకుండా గరిష్ఠంగా ఏడేళ్ల జైలుశిక్షతోపాటు రూ.50 వేల జరిమానా, రెండోసారి పునరావృత్తమైతే రెండేళ్లకు తగ్గకుండా గరిష్ఠంగా పదేళ్ల జైలుశిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుందని చెప్పారు. దీనిపై సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వారి అభిప్రాయం మేరకు బిల్లును సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపాలని స్పీకర్‌ను కోరారు. దీంతో బిల్లుపై లోతైన అధ్యయనం కోసం సెలెక్ట్ కమిటీకి సిఫారసు చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అంతకుముందు బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకొచ్చిన హేట్ స్పీచ్ బిల్లు రాజ్యాంగంలోని ఆర్టికల్-19 ద్వారా కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా, సామాన్యులపై కక్ష సాధించేలా, విద్వేషపు ధోరణితో ఉందన్నారు. ఇది పాలకులు చేసిన తప్పును ఎత్తిచూపే అవకాశం లేకుండా చేయడమేనని ఆరోపించారు. నేరం చేయలేదని రుజువు చేసుకునే హక్కు కూడా బాధితులకు లేకుండా పోతుందన్నారు. "రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికే ఈ బిల్లు ఉంది. మీరు (కాంగ్రెస్) శాశ్వతంగా అధికారంలో ఉండరు. మీరు దిగిపోతే ఈ బిల్లును మీపైనే ప్రయోగించే అవకాశం ఉంటుంది. దీనిపై హౌస్ కమిటీ వేయాలి" మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బిల్లులోని సెక్షన్-3 ప్రమాదకరమైందని, ఒక వాట్సాప్ గ్రూప్‌లో అడ్మిన్ పోస్టు పెడితే.. గ్రూపులోని సభ్యులందరినీ బాధ్యులను చేయడమేంటని ప్రశ్నించారు. "అధికారంలో ఉన్నప్పుడు అన్నీ అనుకూలంగా ఉంటాయి. ఇప్పుడు మీరు తెచ్చే బిల్లు.. రేపు ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు మిమ్మల్ని భయపెట్టవచ్చు. సామాజిక మాధ్యమాలపై అతి నియంత్రణ మంచిది కాదు" అని బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్ అన్నారు. ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.

**భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం..**

హేట్ స్పీచ్ బిల్లు భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించేవిధంగా ఉందని, బిల్లులో చాలా లోపాలున్నాయని మజ్లిస్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల అన్నారు. ఒక దేవుడిపై మరో దేవుడిని నమ్మేవాళ్లు విమర్శలు చేసినంత మాత్రాన కేసులు పెట్టాలనుకోవడం తప్పు అని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఉన్న చట్టాలు చాలునని, కొత్తగా చట్టాలు అవసరం లేదని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. దేశంలో విద్వేష ప్రసంగాలు పెరుగుతున్నాయని, వీటిని సుమోటోగా స్వీకరించి నియంత్రించాలని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, నాగరాజు, శంకర్, రాగమయి, శ్రీగణేష్, శంకరయ్య తదితరులు ఈ బిల్లును కఠినంగా అమలు చేయాలని కోరారు.

**ప్రజాస్వామ్య గొంతుకను నొక్కేందుకే: కేటీఆర్**

రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లును ప్రజాస్వామ్యం గొంతు నొక్కేందుకే తెచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే విపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ పదజాలాన్ని పొందుపరిచారని ఆరోపించారు.

## కఠినంగానే 'హేట్ స్పీచ్' బిల్లు!

- విద్వేష వ్యాఖ్యలు చేసే సభ్యుడే కాదు.. సంఘం నాయకుడు కూడా బాధ్యుడే
- సంస్థపై కూడా చర్యలు తీసుకుంటారు
- రిజిస్టర్ కాకున్నా సంఘంపై చర్యలు

హైదరాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ విద్వేషపూరిత ప్రసంగం, ద్వేషపూరిత నేరాల నివారణ బిల్లు-2026' అత్యంత కఠినంగా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక సంఘంలో సభ్యుడు విద్వేష ప్రసంగం చేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా.. ఆ సభ్యుడే కాకుండా సదరు సంఘం నేత కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆ సంస్థ లేదా సంఘం రిజిస్టర్ అయినా, కాకున్నా సంఘంపై చర్యలు తీసుకోవాలని ఈ బిల్లు చెబుతోంది. సోమవారం శాసనసభలో దీనిని ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. అన్ని పార్టీల సభ్యుల వ్యతిరేకించడంతో సెలెక్ట్ కమిటీకి పంపించింది.

**ఈ బిల్లులో ఏముందంటే..**

